# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-14- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 18 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య

# తీవ్ర ఉద్రిక్తత

- ఇస్ఫహాన్ అణు స్థావరాలపై ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ దాడులు
- ఆరుగురు టాప్ మిలిటరీ కమాండర్స్, 9 మంది అణు శాస్త్రవేత్తల మృతి
- ఇరాన్ మిస్సైల్ దాడులతో టెల్‌అవీవ్, జెరూసలెంలో పేలుళ్లు
- నెతన్యాహు పిలుపు: ఇరాన్ ప్రజలు తిరుగుబాటుకు సిద్ధం కావాలి
- ఐరన్ డోమ్ ద్వారా ఇజ్రాయెల్ మిస్సైళ్లను ఎదుర్కొన్న తీరుపై ప్రశంస

**టెహ్రాన్**

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు తీవ్రమయ్యాయి. ఇజ్రాయెల్ దాడులతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ప్రతిస్పందన దాడులు మొదలుపెట్టింది. టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది. ఆయా ప్రాంతాల్లోని పలు లక్ష్యాలపై డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేపట్టింది. మరోవైపు వాటిని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ఇంటర్‌సెప్టార్ కిపణులను ప్రయోగించింది. ఇరాన్ చేపట్టిన మిసైల్ దాడుల్లో టెల్ అవీవ్, జెరూసలెంలో పలుచోట్ల బాంబులు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో పలువురు గాయపడ్డారు. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ భూభాగంలో సైరన్లు మోగాయి. తమ పౌరులే లక్ష్యంగా టెహ్రాన్ దాడి చేపట్టినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ప్రస్తుతం తమ పౌరులకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది.

మిగతా 6లో..

# 265 మందికి పైగా మృతి

## కాలిన మృతదేహాల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు

- టేకాఫ్ తర్వాత కొన్ని క్షణాల్లోనే విమానం కుప్పకూలింది
- 1.25 లక్షల లీటర్ల ఇంధనం కారణంగా భారీ అగ్నిప్రమాదం
- 1000 డిగ్రీల సెల్సియస్‌కు చేరిన ఉష్ణోగ్రత
- సహాయక చర్యలు క్లిష్టతరం – ఎస్‌డీఆర్ఎఫ్
- హాస్టల్ శిథిలాల కింద చిక్కుకున్న కొందరిని ప్రాణాలతో కాపాడిన స్థానికులు
- మంటల తీవ్రతకు పక్షులు, శునకాలు కూడా సజీవంగా తప్పించుకోలేకపోయాయి
- విమాన ప్రయాణికులతో పాటు హాస్టల్ విద్యార్థులూ ప్రాణాలు కోల్పోయారు
- మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష

6లో..



## బ్లాక్‌బాక్స్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం

- బీజే మెడికల్ కాలేజీ భవనం మీద నుంచి బ్లాక్‌బాక్స్ లభ్యం
- సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటాతో ప్రమాదం కారణాలపై స్పష్టత కోరుతున్న అధికారులు




6లో..

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం..

- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి...
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి...
- విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి...
- గురుకుల పాఠశాల సదుపాయాలు డే స్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

2లో..



**రాష్ట్రంలో కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి**

2లో..

## రైతు నేస్తం కార్యక్రమానికి

# ఏర్పాట్లు పూర్తి చేయండి

- నిపుణుల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోండి
- కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఈ నెల 16వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరగనున్న రైతునేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2లో..



# మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి...

- తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి
- ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు
- గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం




**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ - 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ' మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. అనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర జీడీపీ ₹16.12 లక్షల కోట్లకు చేరింది.

మిగతా 2లో..



# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- రూ.54.89 కోట్ల దుర్వినియోగంపై విచారణ వేగవంతం
- కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డి స్టేట్‌మెంట్లు
- జూమ్ ద్వారా ఫార్ములా–ఈ సంస్థ ప్రతినిధుల విచారణ

6లో..

# ప్రశాంతంగా ముగిసిన బార్ల డ్రా..

- లబ్ధిదారులను స్వయంగా కలిసిన కమిషనర్ సి. హరి కిరణ్
- 28 బార్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శంగా జరిగిందని కమిషనర్ వెల్లడి.

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

బార్ల దరఖాస్తు దారుల సమక్షంలో ప్రశాంతంగా డ్రా ప్రక్రియ ముగిసిందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దరఖాస్తుదారులకు, ఎక్సైజ్ అధికారులందరికీ ధన్యవాదాలు, డ్రాలో గెలుపొందిన లబ్ధిదారులకు కమిషనర్ శ్రీ హరి కరణ్ అభినందనలు తెలిపారు. గోల్కొండ నార్సింగ్ ప్రాంతంలోని అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్ హాల్లో జిహెచ్ఎంసి పరిధిలోని 24 బార్లకు 3,525 దరఖాస్తులు వచ్చాయి.

మిగతా 2లో..



# మొహర్రంకు నిధులు విడుదల చేయాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా నిధులివ్వలేదు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

షియా ముస్లింలకు అత్యంత పవిత్ర మైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ గారి ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రంకు ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు.



మిగతా 2లో..



## తెలంగాణకు

# నాలుగు రోజుల పాటు వర్షసూచన

- రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాల ప్రభావంతో వర్షాలు
- దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో భారీ వర్షాల హెచ్చరిక
- హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం; ట్రాఫిక్‌కు ఆటంకం

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, అందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామాలు, పట్టణాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. బోధనా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం అధికారులకు సూచించారు.

"విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్చాలి. హైస్కూల్ స్థాయి నుంచి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకోవాలి. హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి. నాణ్యమైన భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఇస్తున్నందున విద్యార్థులు పెద్ద సంఖ్యలో గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. డే స్కాలర్లకు కూడా అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలి"అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కే.కేశవరావు, సీఎంవో, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి...

(మొదటి పేజీ తరువాయి)

10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9%)ను దాటేసింది. తలసరి ఆదాయం ₹3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగాం. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్‌లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించాం. 2 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ - రెడీ ఎడ్యుకేషన్, సస్టెనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. 'మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే... తెలంగాణ దాన్ని సృష్టిస్తుంది. అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించండి' అని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మర్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.







## రైతు నేస్తం కార్యక్రమానికి
# ఏర్పాట్లు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్లకు తెలిపారు. ప్రతినిధులను ఆహ్వానించి, ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 500 కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని విస్తరించి, ఈ నెల 16 నుండి అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ చెప్పారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతునేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్లను కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. అంతకుముందు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, ఈ నెల 14న హైటెక్స్, హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీష్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిని రంగం నుండి అధిక సంఖ్యలో ప్రముఖులు వస్తున్నందున పార్కింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లను తీసుకున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన బార్ల డ్రా..

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తుదారుల సమక్షంలో కమిషనర్ డ్రా తీశారు. డ్రా బాక్స్ లోని కమిషనర్ కాయిన్స్ తీసి ఇవ్వగా జాయింట్ కమిషనర్ హెడ్ క్వార్టర్స్ కే ఏ బి శాస్త్రి నెంబర్ దరఖాస్తుదారుల సమక్షంలో వెల్లడించారు. డ్రాలో బార్ షాప్ గెలుపొందిన లబ్ధిదారులు లబ్ధిదారులు అలాట్మెంట్ లెటర్ ని తీసుకొని వెళ్లాలని కమిషనర్ ప్రతి ఒక్కరిని కలిసి చెప్పారు. 90 రోజుల్లోగా బార్ల ప్రక్రియను పూర్తి చేసుకుని నడిపించుకోవాల్సిందిగా కోరారు.

హైదరాబాద్ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్లు పి. దశరథ్, కే ఏ బి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ అనిల్ కుమార్ రెడ్డిలతోపాటు హైదరాబాద్ రంగారెడ్డిలోని అన్ని డివిజన్లో ఈఎస్లు ఇద్దరు అందరికి పేరుపేరునా కమిషనర్ అభినందనలు తెలిపారు. బాక్సులో కాయిన్స్ తిట్టినటువంటి జీవన్ కిరణాన్ని కూడా కమిషనర్ అభినందించారు. జిహెచ్ఎంసితోపాటు మిగిలిన నిజామాబాద్ మహబూబ్నగర్ జాల్ పల్లి ప్రాంతాల్లో కూడా ప్రశాంతంగా సిందని కమీషనర్ వెల్లడించారు.







# మొహర్రంకు నిధులు విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని.. ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కేసీఆర్ గారి ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మోహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మోహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణకు
# నాలుగు రోజుల పాటు వర్షసూచన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 4050 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకపూల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.





## సరస్వతీ దేవాలయంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం

◆ **వేద మంత్రోచ్చారణల మధ్య తొలి అక్షరాల దిద్దిన చిన్నారులు**

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని రాయగుడెం గ్రామంలోని సరస్వతీ దేవాలయంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రానికి చెందిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, సంప్రదాయబద్ధంగా పిల్లలు అక్షరాల ప్రథమాంశాన్ని నేర్చుకున్న ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

నూతన విద్యాసంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ మహోత్సవంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది సమిష్టిగా పాల్గొని పిల్లలకు శుభాశీస్సులు అందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "బాల్యంలోనే విద్యకు ఉన్న ప్రాధాన్యతను తెలిసేలా చేయాల్సిన బాధ్యత అందరిమీదా ఉంది. ఈ వయస్సులో విద్యారంభాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించడం చిన్నారుల్లో ఆసక్తిని పెంచుతుంది. బడులు తెరిచే రోజునే అక్షరభ్యాసం నిర్వహించడం అభినందనీయం," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ సింగ్, సీనియర్ ఉపాధ్యాయుడు పూల్ సింగ్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ప్రతిభ, మహిళ సంఘ అధ్యక్షురాలు స్రవంతి, వి.ఓ చైర్మన్ రాజమ్మ, సీఆర్పి రనూప, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

◆ **సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండా కార్యకలాపాలు**

◆ **ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లను బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించాల్సిన అవసరం ఉన్నా, చాలా పాఠశాలలు నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నాయని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక (జెఏసి) పేర్కొంది. ఈ మేరకు బిఆర్ఎస్వీ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, జనసేన, బిజెవైయం, ఎస్టీ సెల్ విద్యార్థి సంఘాల ప్రతినిధులు స్టేషన్ ఘనపూర్ మండల విద్యా వనరుల కేంద్రంలోని ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.42 ప్రకారం ఫీజుల నియంత్రణ, సీబీఎస్ఈ అనుమతి, అర్హత గల ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాల్లో నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థి నాయకులు మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సీబీఎస్ఈ అనుమతి లేకుండానే ఆ గుర్తింపు ఉన్నట్లు ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయన్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే అర్హతలేని పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ లేకుండా, పూర్తిస్థాయి పరిశీలన చేయకుండా అనుమతులు మంజూరవుతున్నాయని ఆరోపించారు.

ఫీజుల విషయంలో పాఠశాలలు 10% నుంచి 20% వరకు ఇష్టానుసారంగా పెంపు చేస్తున్నాయనీ, కేవలం ఎల్కేజీ విద్యార్థులకు కూడా రూ.20,000 దాటిన ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. డొనేషన్ పేరుతో అధిక మొత్తాలు వసూలు చేయడంపై కూడా విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. విద్యా శాఖ అధికారులు చట్టం అమలు చేయాల్సిన బాధ్యతను విస్మరిస్తుండటంతో ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహం లభిస్తున్నదని విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి అవసరమైతే వాటిని సీజ్ చేయాలన్నది వారి డిమాండ్.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా యాకన్న రాథోడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్, బిజెవైయం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు మునిగాల పవన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నూనావత్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు



## అంగన్ వాడి సెంటర్ లో బడిబాట కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శుక్రవారం ఖమ్మం నగరం ముస్తఫా నగర్ సెక్టార్ ఖమ్మం అర్బన్, ముస్తఫా నగర్ 1,2 కొత్తూరు 2 సెంటర్లలో అంగన్ వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ,అంగన్వాడి టీచర్లు జి కృష్ణవేణి, బి ధనలక్ష్మి, సిహెచ్



పద్మ, ఆయాలు, ఏఎన్ఎం ఉమా ఆశా వర్కర్ ఎన్ విజయ మరియు కార్యకర్తలు హాజరైనారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.











## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం...

◆ **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి....

◆ **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు.

మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు. 202526 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 202526 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

◆ **అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

చదువుతోనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పెద్దమందడి మండల అల్వాల ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల తో విద్యాబోధన ఉంటుందని తెలిపారు.శుక్రవారం పెద్దమందడి మండలంలోని అల్వాల్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల గుమ్మానికి మామిడి ఆకులతో తోరణాలు కట్టి విద్యార్థులకు ఉత్సాహంగా స్వాగతం పలికారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనను అందించేందుకు కొత్త అడ్మిషన్లు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఫీజులు లేకుండా ప్రవేశాలు కల్పిస్తామని, ఏడాదికి ఉచితంగా రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మధ్యాహ్న భోజనం వంటి వసతులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం కోసం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించామని వివరించారు.కార్యక్రమంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పెద్దలు పిల్లల చేత అక్షరాలను దిద్దించి సామూహిక అక్షరాభ్యాసాన్ని జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యే బంగారు భవిష్యత్తు. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి మంచి విద్యకు నాంది పలకాలి, అని సూచించారు.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, శ్రీనివాసులు, దర్గయ్య, రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ రమాదేవి, వెంకట్ రాములు, నాగరాజు, ఓంకార్ రెడ్డి, అజ్గర్, లక్ష్మి, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రజల అవసరాలను సకాలంలో సమకూరుస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్

◆ **వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




రాష్ట్ర ప్రభుత్వం విద్యా,క్రీడా రంగాలను బలోపేతం చేసేందుకు, గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టిసారిస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు.మునుపెన్న డూ లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి,ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తూ పాఠ శాలల పునః ప్రారంభం రోజు కన్నా ముందే పాఠశాలలకుపాఠ్యపుస్తకాలు,నోటబుక్కులు ,ఏకరూప దుస్తులు చేరిపోవడం,పాఠశాలల ప్రారంభంరోజే విద్యార్థులకు అందజేయడం ఇందుకు నిదర్శనం అన్నారు.శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు,శ్రీరంగాపురం మండలాలలో పర్య టిస్తున్నారు. శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచా యతీ భవనం ను ప్రారంభించి,అయ్యవారి పల్లి గ్రామంలోనిర్వహించినబడిబాట,అక్ష రాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను నోట్ బు క్కులను,పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణపనులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెబ్బేరు,శ్రీరంగపురం మండలాలలోని ఈర్లదిన్నె, బునియాది పూర్, సూగూరు, గ్రామాల్లో పర్యటించి నూతన పంచాయతీ భవనాలకు అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షు లు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు శ్రీనివాస్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వనపర్తి మాజీ, కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, నాయకులు రంజిత్ కుమార్, వెంకట్ రాములు,శ్రీహరి రాజు, యుగేందర్ రెడ్డి,రా మచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం రాజశేఖర్,వెంకటేష్ సాగర్,కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూలును పాలకుర్తిలోనే నిర్మించాలి

◆ **ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన సమావేశం**

**పాలకుర్తి , తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణంలో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజ కవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రెడ్డి ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయడం జరిగింది. ఈ స్కూలుకి 20 నుంచి 25 ఎకరాల భూమి అవసరం. పాలకుర్తి మండల కేంద్రంలో భూమి లేదనే సాకుతో కొడకండ్ల మండలం కేంద్రానికి తరలిస్తున్నారు. ఈ స్కూల్ ని తరలిస్తున్న దృష్ట్యా పాలకుర్తి మండలంలో ఉన్నటు వంటి అన్ని గ్రామాల ప్రజలమంతా రాజకీయాలకు, పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా పాలకుర్తి మం డలాన్ని అభివృద్ధి కోరుకుంటూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ కా ర్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ పాలకుర్తికి మండల కేంద్రానికి గత రెండు దశాబ్దాలుగా విద్యారంగ సంస్థల ఏర్పాటులో అన్యాయం జరిగిందని అన్నారు. పాలకుర్తికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పాల కుర్తిలోనే నిర్మించాలని భూమి లేదనే సాకుతో కొందరు వ్యక్తులు కొడకండ్ల మండలం గ్రామీణ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాల్ని మానుకోవా లని అన్నారు. పాలకుర్తిలో ప్రభుత్వ విద్యా సంస్థలు లేక వెనుకబడిందని విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. పా లకుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు, పాలకుర్తి లో ప్ర భుత్వ భూములు, భవనాలు లేవనే సాకుతో పాలకుర్తి కి మంజూరైన ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలను గూడూరు గ్రామాని కి తరలించారని అన్నారు. అదే విదంగా బి.సి గురుకుల పాఠశాల మొండ్రాయికి తరలించా రని, మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ కళాశాలను కొన్ని రోజులు పాలకుర్తి ఉన్నత పాఠశాల లో నడిపించి వసతులు లేవు అనే సాకుతో తొర్రూరు మండలం నాంచారి మదూరు కు తరలించారని అన్నారు. ఇలా ప్ర భుత్వరంగ విద్యాసంస్థలు అన్నీ ఒక్కొకటిగా



తరలిస్తున్నారన్నారు. మన పాలకుర్తి పట్టణం, మండలం ఉమ్మడి జిల్లాలోనే పూర్తి స్థాయిలో అన్ని సదుపాయాలు, రోడ్లు, రవాణా సౌకర్యా లతో అభివృద్ధిలో ఉందని కావునా పాలకుర్తి నియోజకవర్గానికి మంజూరైన ఈ స్కూల్ ని పాలకుర్తిలోనే నిర్మించాలనే నినాదంతో విద్యార్థులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘల నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యో గులు, వర్తక వాణిజ్య వ్యాపార వర్గాలు, కార్మికులు ఐక్యంతో సమిష్టిగా ఏర్పడి ఇట్టి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని మన మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసే విధంగా కలిసికట్టుగా పోరాడి సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవిరినేని సోమేశ్వరరావు, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, ముచ్చింతల ప్రసాదరావు, సింగారపు దీపక్, చెరుపెల్లి అశోక్, ఎడవల్లి సోము, దుంపల సంపత్, కందుకూరి రాజేంద్ర చారి, గజ్జి సంతోష్ కుమార్, జంపాల రాజు, శీల లింగయ్య, వన్నాల ధనుంజయ,అనపర్తి యాకూబ్, పబ్బా సంతోష్, నంద్యాల ఉమాకర్, తదిత రులు పాల్గొన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసిన అధికారులు

◆ **సొంతింటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శుక్రవారం అధికారులు ముగ్గులు పోశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశం మేరకు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సూచనతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ కార్య దర్శి వెంకటస్వామి మంజూరైన ఇండ్లకు ముగ్గులు పోశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించు కోవాలని వెంకటస్వామి తెలిపారు. ఈ సం దర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల నె రవేర్చిందని అన్నారు. లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించుకొని మొదటి విడత బిల్లుకు సిద్ధంగా ఉండాలని లబ్ధిదా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, ఇం దిరమ్మ కమిటీ సభ్యులు చందు రెడ్డి, గుండెల ఆంజనేయులు, రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్, ఎండి సాదిక్, ఎండి లాల్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొ న్నారు.






# పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

◆ **ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2276 మొబైల్ ఫోన్లను రికవరీ**

◆ **వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను (సీఈ ఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధి తులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.

పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషన ర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమి షనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానుల కు అప్పగించినట్లు తెలిపారు.

ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిష నరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకో వాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదా న్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించ నవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినం దించారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

◆ **పటాన్‌చెరు ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన నవభారత్ నిర్మాణ్ యువసేన ప్రతినిధి**

**పటాన్‌చెరు, తెలంగాణ ముచ్చట్లు:**



పటాన్‌చెరు మండల పరిధిలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠ శాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రైవేట్ పాఠశాలలు 2009 విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అడ్మిషన్, డొనేషన్ పేరుతో తల్లిదండ్రు లపై ఆర్థిక భారం మోపుతున్నాయి. యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు కూడా అధిక ధరలకు అమ్ముతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల వీలుచూసే ధరల విధానం, ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి తగ్గేలా ప్రభావం చూపుతున్నదని ఆయన అభి ప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాలను మండల విద్యాశాఖాధికారి కి తెలియజేశామని, తగిన చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్ర మాణాలను బలోపేతం చేయడం ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థల పోటీ ధోరణికి ప్ర త్యామ్నాయం కట్టుబట్టేలా చర్యలు చేప ట్టాలని మెట్టు శ్రీధర్ అభిప్రాయపడ్డారు.

# లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం

◆ **14న జాతీయ మెగా లోక్ ఆథాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**

◆ **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



లోక్ ఆదాలత్ ద్వారా స్వత్వ సత్వర న్యాయం జరుగుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వివాదాలు అనేవి పెంచుకోవాలను కుంటే జీవితకాలం కొనసాగుతాయి... ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపో తాయని, జిల్లాలో వివిధ రకాల రాజీప డదగు కేసులు కక్షిదారులకు రాజీమా ర్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025వ తారీఖు వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హా జరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధా నికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నే రస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశం లో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా బాధి తులకు మంచి అవకాశమని, సద్విని యోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో సాముహిక అక్షరాభ్యాసం

◆ **చిన్నారులకు పలకలపై అక్షరాలు దిద్దించిన ఉపాధ్యాయులు**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**




పెద్దమందడి మండలం మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద రావు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నూతనంగా చేరిన చిన్నారు లకు పలకలపై అక్షరాలు దిద్దించారు. ముందుగా అక్షరాభ్యాసం కార్యక్రమం లో భాగంగా సరస్వతీ దేవి మాత పూజ కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు అక్షరాలు దిద్ధించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని తప్పకుండా ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని ఉపాధ్యాయు లు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గెలిచాడు ప్రధా నోపాధ్యాయులు వరప్రసాద్ రావు, సీనియర్ ఉపాధ్యాయులు రణదివ్, ప్రా థమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ , రమేష్, విష్ణు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించండి!

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**

శుక్రవారం ఖమ్మం జిల్లా, వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని సూపర్ వైజర్ భవాని ఆధ్వర్యంలో ని ర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఇంచార్జీ సిడిపిఓ మెహ్రూనీసా బేగం పాల్గొన్నారు. ఐదేళ్ల లోపు బాల బాలిక లను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించా లని ప్రభుత్వం అందించే రాయితీలు పొందవచ్చని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.. ఇంటర్ విద్యాశాఖ అధికారులు
- టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి



**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబులు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు.

2025 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు. తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు.

జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

## ఎల్లా పూర్ ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు;**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ ఎల్లాపూర్ లో సర్వే నంబర్ 246 లో గల ప్రభుత్వ భూములు చేపల ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన గోదాము కలిగిరి బంగ్లా హౌస్ లు చేపల బావికి సంబంధించి కూల్చిన శిధిలాలకు సంబంధించిన విషయాలను ఆర్డీవో రాతోడ్ రమేష్ కు గ్రామస్తులు పూర్తిస్థాయిలో వివరించారు.అంగడి స్థలం మొత్తం పరిశీలించారు. పూర్తి వివరాలను మండల సర్వేర్ సుజాత యంఆర్ఐ ఫజిల్ లను సర్వే వివరాలు తెలియజేయాలని ఆర్డీవో ఆదేశించారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా గ్రామస్తులతో పాటు అధికారులు కూడా పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ,సిపిఐ నాయకులు మోతిలింగారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి సునీల్,భాష బోయిన కుమారస్వామి,బన్నీ ,బిజెపి నాయకులు గోపన బొయిన రవీందర్,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు దోమల శ్రీనివాస్,అంబేద్కర్ సంఘ నాయకులు రేణు కుంట్ల చిరంజీవి,వీరబోయిన తిరుపతి,గోపరాజు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి మండలం, బి గంగారం గ్రామంలో శుక్రవారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యన్ఎస్ఎస్ విభాగం సాయిస్ఫూర్తి సేవా సమితి వారి సంయుక్తాధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో 85 మంది విద్యార్థినీ,విద్యార్థుల రక్త పరీక్షలు నిర్వహించి వారి యొక్క రక్త నమూనా గుర్తించి వారి నుండి రక్తం సేకరించి భద్రపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు మరియు టెక్నీషియన్లు పర్యవేక్షణలో క్యాంపు నిర్వహించటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ, ప్రమాదం జరిగినప్పుడు అవసరమైన అన్ని గ్రూపుల నమూనా రక్తం అందుబాటులో ఉండే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశిష్ట అతిథి డాక్టర్ వి చంద్రమోహన్ ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి నుంచి లయన్ పెనుగొండ.రమేష్ అధ్యక్షులు, లయన్ దాసరి.ఉమా మహేశ్వర బాబు కార్యదర్శి, లయన్ గోగడ.రమేష్ కోశాధికారి, దారా నరసింహారావు మరియు ప్రతినిధులు బ్లడ్ బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ మాట్లాడుతూ, తమ కళాశాల యన్ఎస్ఎస్ విభాగం సాయిస్ఫూర్తి సేవా సమితి వారు గత 15 సంవత్సరాల నుండి అంటే 2009 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలల్లో ముందుంటుందని ఆపదలో ఉన్నవారికి అన్ని గ్రూప్ లకు చెందిన రక్తం అందుబాటులో ఉండే విధంగా భద్రపరచటంతో పాటు రక్తం బాధితులకు అందేవిధంగా చూస్తుందని చెప్పారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ప్రతినిధులు రక్తదానం చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లు, జ్యూస్ మొదలగు వాటిని పంపిణీ చేసి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆఫీసర్ బలుసుపాటి.సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్, అలాగే ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మరియు ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థినీ, విద్యార్థులు సమన్వయకర్తలుగా వ్యవహరించడం జరిగింది.

# ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదా ?

దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడిరచడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది. అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు.




# టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం




విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకుస్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయ నున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మోమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

# అక్షరయానంలో ఒక ఉద్యమ ప్రతీక



తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నిండి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచుకున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు.సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా వ్యక్తిగత భావాల కంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. "నాగభైరవ ఖండికలు", "నాగభైరవ గేయాలు" వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు. విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. "విమర్శలో నాగభైరవ", "విమర్శ వ్యాసాలు" వంటి గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. "తెలుగు సాహిత్య వికాసం", "ప్రాచీన తెలుగు సాహిత్యం ఒక పరిశీలన" వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి. అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి. నాటక రచయితగా ఆయన 'గొడుగు', 'నిశ్శబ్ద ఉద్యమం' వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా 'మూసిన కళ్ల వెలుగు' వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు. నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది. అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమ కారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు. 1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతున్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం. ఇందువల్లనే ఆయన్ని "ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత"గా అభివర్ణించవచ్చు.

# సాహిత్యమూ, పాత్రికేయమూ కలిసిన జీవనయానం

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు ౹ నందూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్ర ప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గొల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కుపెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా? నాఖ్యానము', 'జెజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయనవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు. ఆయన సోదరుడు నందూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే. నందూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా దృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ౹ రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ౹ నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్యంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నందూరి పార్థసారథి సాహిత్యమూ, దృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: హొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# 265 మందికి పైగా మృతి

**అహ్మదాబాద్**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు పేర్కొన్నారు.

ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. "ప్రమాదం గురించి సమాచారం



రాగానే మధ్యాహ్నం 22.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయింది" అని ఆ అధికారి వివరించారు.

అందుకే నాకు మంటలు అంటుకోలేదు: విమాన ప్రమాద మృత్యుంజయుడు విశ్వాస్ "గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకు ముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారింది" అని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు.

ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

## బ్లాక్‌బాక్స్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం

**అహ్మదాబాద్**

అహ్మదాబాద్(గుజరాత్) ఎయిరిండియా విమాన ప్రమాద విచారణలో పురోగతి చోటు చేసుకుంది. ఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో మరిన్ని కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అంతకు ముందు.. బ్లాక్‌బాక్స్ దొరికిందంటూ ప్రచారం జరగ్గా.. అధికారులు కొట్టిపారేసిన సంగతి తెలిసిందే.


ఎయిరిండియా బోయింగ్ 7878 విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై ఆరంజె కలర్‌లో ఉన్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ఏ171 బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఈ బ్లాక్ బాక్స్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ భాగాలుంటాయి. వీటిల్లో విమాన డేటా రికార్డింగ్, వేగం, ఎత్తు గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సీవీఆర్‌లో రికార్డయిన చివరి రెండు గంటల పైలెట్, కోపైలెట్‌ల మధ్య సంభాషణ వినొచ్చు. గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యే

## మృత్యుంజయుడితో మాట్లాడిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుండి తప్పించుకుని ప్రాణాలతో బయట పడిన వ్యక్తిని ప్రధాని మోడీ కలిశారు. విమాన ప్రమాద బాధితులను పరామర్శించేందుకు ప్రధాని శుక్రవారం అహ్మదాబాద్ కు వెళ్లారు. మొదట సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన ఆయన.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి పరామర్శించారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణిస్తున్నవారిలో అందరూ చనిపోగా.. విశ్వాస్ కుమార్ రమేష్ అనే వ్యక్తి ఒక్కడే ప్రాణాలతో బయటపడిన సంగతి తెలిసిందే. ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని.. అక్కడ చికిత్స పొందుతున్న విశ్వాస్‌ను పరామర్శించి అతనితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, ఘనలో ఇప్పటివరకు మృతుల సంఖ్య 297కు చేరుకుంది. విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మరణించినట్లు ఎయిర్ ఇండియా వెల్లడిరచింది. మృతులలో 229 మంది ప్రయాణికులు, 12



మంది సిబ్బంది ఉన్నారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలడంతో మరో 56 మంది మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.



## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు శుక్రవారం పంపిన నోటీసులో సూచించారు. ఈ కేసులో కేటీఆర్ ఏ-1గా ఉన్నారు. వాస్తవానికి మే 28నే తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు మే 26న ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు.

అయితే విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ నెల 16న విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో



నిర్వహించిన ఫార్ములా-ఈ కార్ రేస్‌లో రూ.54.89 కోట్లు దుర్వినియోగం జరిగినట్టు ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి విదేశీ కంపెనీకి డబ్బులు పంపారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేసులో ఏ-2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ-3గా ఉన్న హెచ్‌ఎండీఏ బోర్డు మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్‌ఎన్‌రెడ్డిని సైతం ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారించారు. జనవరి 8న అర్వింద్‌కుమార్‌ను, జనవరి 9న కేటీఆర్, 10న బీఎల్‌ఎన్‌రెడ్డిని, అదే నెల 18న గ్రీన్‌కో ఏస్ నెక్సట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. వీరందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులు, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా విచారించారు. తాజాగా కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండడంతో ఈ కేసు దర్యాప్తు తుది దశకు చేరినట్టుగా తెలుస్తోంది. ఏసీబీ నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ సైతం ధ్రువీకరించారు.

## ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)


ఇజ్రాయెల్ అంతటా డజన్లకొద్దీ లక్ష్యాలపై దాడులు చేపట్టినట్లు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. మరోవైపు రెండు ఇజ్రాయెల్‌కు చెందిన ఫైటర్ జెట్‌లను కూల్చినట్లు ఇరాన్ తెలపగా, ఇజ్రాయెల్ ఆ వార్తలను తోసిపుచ్చింది. ఇరాన్ 100కు పైగా క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే వాటిలో చాలా వాటిని లక్ష్యాన్ని చేరకముందే కూల్చినట్లు తెలిపింది.



**24 గంటల్లోపే మళ్లీ దాడులు చేపట్టిన ఇజ్రాయెల్**

ఇరాన్ దాడులు చేపట్టకముందు శుక్రవారం రాత్రి ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగింది. అణు, మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. ఇస్ఫహాన్ అణుస్థావరంపై విరుచుకుపడ్డట్లు ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. రాజధాని టెహ్రాన్‌తో పాటు మొత్తం 200 లక్ష్యాలపై దాడిచేసినట్లు తెలిపింది. ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ జెట్‌లు ఇస్ఫహాన్ ప్రాంతంలోని అణుస్థావరంపై విరుచుకుపడి లక్ష్యాలను ఛేదించినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈ ప్రాంతంలో అణుబాంబుల తయారీ కోసం యురేనియం శుద్ధి ప్రక్రియ జరుగుతోన్నట్లు ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. యురేనియం శుద్ధి కోసం వినియోగించే ల్యాబ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. ఈ మేరకు ఇస్ఫహాన్‌లోని అణుస్థావరాలు ఉన్న నిర్మాణాలను ఎక్స్‌లో పోస్టు చేసింది. తమ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు ఎయిర్ బేస్‌లను ధ్వంసం అయినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. అవసరమైనంత మేరకు మళ్లీ దాడులు చేపడతామని ఇజ్రాయెల్ తెలిపింది.

**ఇరాన్ ప్రయోగించిన మిసైళ్లను అడ్డుకుంటున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్**



ఇరాన్ నాయకత్వంపై తిరుగుబాటుకు పిలుపునిచ్చిన నెతన్యాహు

టెల్‌అవీవ్, టెహ్రాన్ మధ్య తీవ్రమైన దాడులు చోటుచేసుకుంటున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. ఇరాన్ నాయకత్వంపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్షణాన్ని ఉపయోగించుకొని ఇరాన్ నాయకత్వానికి వ్యతిరేకంగా ఏకం కావాలని పేర్కొన్నారు. ఈ సమయంలో తాను, ఇజ్రాయెల్ ప్రజలు మీకు మద్దతుగా ఉంటారని తెలిపారు. మరోవైపు టెహ్రాన్ హద్దు మీరుతోందని, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణులు ప్రయోగించిందని ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి యోవ్ గాల్లంట్ పేర్కొన్నారు. ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.

**ఆరుగురు టాప్ మిలిటరీ కమాండర్స్ మృతి.. ఐడీఎఫ్**

ఇజ్రాయెల్ శుక్రవారం చేపట్టిన దాడుల్లో మొత్తం ఆరుగురు టాప్ మిలిటరీ కమాండర్స్, తొమ్మిది మంది అణు శాస్త్రవేత్తలు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికార ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ డెఫ్రిన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపారు. చనిపోయిన వారిలో ఇరాన్ మిలిటరీ స్టాఫ్ చీఫ్ మహమ్మద్ బఘేరీ, ఐఆర్‌జీసీ అధిపతి హొస్సేన్ సలామీ, ఖటమ్ అల్ అన్‌బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ హెడ్ ఘోలమ్ అలీ రషీద్, ఐఆర్‌జీసీ ఎయిర్‌ఫోర్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ అమిర్ అలీ హజిజాదె, ఐఆర్‌జీసీ ఎయిర్‌ఫోర్స్ డ్రోన్ యూనిట్ కమాండ్ తాహెర్ పౌర్, ఐఆర్‌జీసీ ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ యూనిట్ కమాండర్ దావోద్ షేఖియాన్ ఉన్నారు.

**ఇరాన్ క్షిపణులను అడ్డుకునేందుకు అమెరికా సాయం!**

టెహ్రాన్ చేపట్టిన మిసైళ్ల దాడులను అడ్డుకునేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేసినట్లు అమెరికా అధికారి తెలిపారు. యాక్సియోస్ మీడియాకు ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. మరోవైపు ఇరుదేశాల పరస్పర దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో మాట్లాడినట్లు వైట్‌హౌస్ తెలిపింది.

**ఇజ్రాయెల్ దాడులను ఖండించిన పుతిన్**

ఇజ్రాయెల్ దాడులను రష్యా అధ్యక్షుడు పుతిన్ ఖండించారు. ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను రాజకీయ, దౌత్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని ఇరు దేశాలను ఆయన కోరారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న దాడుల నేపథ్యంలో పుతిన్ రెండు దేశాల అధినేతలకు ఫోన్ చేసి మాట్లాడారు. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను పుతిన్ ఖండించినట్లు పేర్కొంది. యూఎన్ చార్టర్‌ను ఇది ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఇరాన్ అధికారుల మృతికి పుతిన్ సంతాపం తెలిపినట్లు క్రెమ్లిన్ ఒక ప్రకటనలో తెలిపింది.


**ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, సౌదీ యువ రాజు**

ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో సౌదీ యువరాజుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, బ్రిటన్ ప్రధాని కేర్ స్టార్మర్ ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో స్థిరత్వ సాధన, ఉద్రిక్తతలను తగ్గించడం, దౌత్య మార్గాల ద్వారా వివాదాలను పరిష్కారంపై వీరు చర్చించారు.

# ఈ అలవాట్లు మీ జీవితాన్నే మార్చేస్తాయి..!

ఉదయం ఎలా మొదలుపెడితే ఆ రోజు అంతా మన ఆలోచనలు శరీర స్థితి దానిపై ఆధారపడి ఉంటాయి. రోజూ ఉండే ఒత్తిళ్లు, నిద్రలేమి లాంటి సమస్యల నుంచి బయటపడటానికి కొంత సమయం మనకు మనమే కేటాయించుకోవాలి. ఉదయాన్నే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తే శరీరం మనసు రెండూ ఉల్లాసంగా ఉండగలవు. రాత్రిపూట 5 నుంచి 7 తులసి గింజలను నీటిలో నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి. ఇవి శరీరానికి తేమను చక్కగా సమతుల్యం చేస్తాయి. యాంటీఆక్సిడెంట్ లక్షణాల వల్ల శరీరంలోని వేడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పద్ధతి మీ రోజును బాగా ప్రారంభించడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఫోన్ చూస్తే మనసుకు ప్రశాంతత లేకుండా మారుతుంది. చుట్టూ జరుగుతున్న వార్తలు, సోషల్ మీడియా నోటిఫికేషన్లు మన ఉదయాన్ని తొందరగా ఆందోళనలోకి నెడతాయి. మొదటి 30 నిమిషాలు మొబైల్ కు దూరంగా ఉండండి. దానికి బదులుగా పచ్చని చెట్ల మధ్యలో కాసేపు నిశ్శబ్దంగా కూర్చోవచ్చు లేదా ప్రశాంతంగా మౌనంగా ఉండండి. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని ఉదయం తాగడం ద్వారా శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే వేడి నీరు తాగడం మన శరీరానికి ఒక సహజ డిటాక్స్ ప్రక్రియగా పని చేస్తుంది. రోజంతా శక్తిగా ఉండాలంటే సరైన బ్రేక్ ఫాస్ట్ చాలా అవసరం. తక్కువ చక్కెర కలిగిన జీర్ణానికి అనుకూలమైన ధాన్యాలు, పండ్లు, నట్స్ తీసుకోవడం మంచిది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా స్వచ్ఛమైన ఆహారాన్ని ఎంచుకోవాలి. ఇలా చేస్తే మానసిక స్పష్టత కూడా పెరుగుతుంది. ఉదయాన్నే 5 నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చుని రోజూ ఉండే ఆందోళనల నుంచి కాసేపు విరామం తీసుకోవడం అవసరం. శ్వాసపై ధ్యానం లేదా మెలోడీ సంగీతం వినడం ద్వారా మనసు ప్రశాంతంగా మారుతుంది. ఇది శరీరానికే కాదు మన ఆలోచనల తీరుకు కూడా మంచి మార్గాన్ని కలిగిస్తుంది. మీకు ఎక్కువ సమయం లేకపోయినా సరే ఉదయాన్నే కనీసం 5 నిమిషాలు స్ట్రెచింగ్ లేదా సూర్య నమస్కారాలు చేయడం శరీరానికి మంచి శక్తిని ఇస్తుంది. కండరాల ఉల్లాసం, రక్త ప్రసరణ మెరుగుపడటం, శరీరం ఫ్రెష్ గా మారడం లాంటి లాభాలు ఉంటాయి. నిద్రలేచిన వెంటనే ఆ రోజు చేయాల్సిన ముఖ్యమైన పనులను గుర్తించండి. వాటికి ప్రాధాన్యతనిచ్చి దృష్టి పెట్టండి. ఇలా చేస్తే పనులపై స్పష్టత ఏర్పడి ఇతర ఆందోళనలు దూరంగా ఉంటాయి. ఇది మీ పనిదినాన్ని విజయవంతంగా మారుస్తుంది. ఈ అలవాట్లను ప్రతి ఉదయం పాటిస్తే శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా మీకు దక్కుతుంది. చిన్న చిన్న మార్పులతో పెద్ద మార్పులను సాధించవచ్చు.





## ఐస్ క్రీం తినడం వల్ల శరీరం నిజంగానే చల్లబడుతుందా ?

ఐస్ క్రీం అంటే చాలా మందికి ఇష్టం.. దీనిని అన్ని వేళలా తినడానికి ఇష్టపడతారు.. ముఖ్యంగా వేసవిలో, చల్లటి పదార్థాలు తినాలని అనిపిస్తుంది. ఈ సీజన్‌లో ప్రజలు ఐస్ క్రీం ఎక్కువగా తీసుకుంటారు.. దాని నుంచి చల్లదనాన్ని పొందుతారు. కానీ ఐస్ క్రీం తినడం నిజంగా శరీరాన్ని చల్లబరుస్తుందా? ఐస్ క్రీం అంటే చాలా మందికి ఇష్టం.. దీనిని అన్ని వేళలా తినడానికి ఇష్టపడతారు.. ముఖ్యంగా వేసవిలో, చల్లటి పదార్థాలు తినాలని అనిపిస్తుంది. ఈ సీజన్‌లో ప్రజలు ఐస్ క్రీం ఎక్కువగా తీసుకుంటారు.. దాని నుంచి చల్లదనాన్ని పొందుతారు. కానీ ఐస్ క్రీం తినడం నిజంగా శరీరాన్ని చల్లబరుస్తుందా? లేదా ఇది కేవలం రుచి మనసుకు సంతృప్తి కలిగించే విషయమా? తరచూ చాలా మందికి ఈ ప్రశ్నకు తలెత్తుతుంది.. ఈ దీనిపై నిపుణులు ఏం చెబుతున్నారు..? వైద్య శాస్త్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తుంది.. ఐస్ క్రీం తినడం శరీరంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది..? ఈ ఆసక్తికర విషయాలను తెలుసుకోండి.. మనం ఐస్ క్రీం తిన్న వెంటనే నోటి లోపల దాని చల్లని ఉష్ణోగ్రతను అనుభవిస్తాము. దీనివల్ల నాలుక నోటి నరాలు చల్లగా అనిపిస్తాయి. దీని ప్రభావం మెదడుకు చేరుకుంటుంది.. మెదడు మన శరీరం అంతటా ఈ చల్లదనాన్ని అనుభూతి చెందేలా చేస్తుంది. అందుకే మనం ఐస్ క్రీం తిన్న వెంటనే చల్లగా అనిపిస్తుంది. మౌంట్ సెయింట్ విన్సెంట్ విశ్వవిద్యాలయం ప్రకారం.. ఐస్ క్రీం నోటికి, గొంతుకు చల్లదనాన్ని మాత్రమే అందిస్తుంది. శరీరం లోపల దాని ప్రభావం భిన్నంగా ఉంటుంది. వాస్తవానికి, ఐస్ క్రీంలో అధిక మొత్తంలో చక్కెర కొవ్వు ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఐస్ క్రీం చల్లదనం కారణంగా, శరీరం జీవక్రియ ప్రక్రియ కొంచెం నెమ్మదిస్తుంది.. కానీ కొంత సమయం తర్వాత శరీరం దానిని వేడి చేయడానికి తన పనిని వేగవంతం చేస్తుంది. అంటే, మీరు కొద్దిసేపు చల్లగా అనిపించవచ్చు.. కానీ తరువాత శరీరం మరింత వేడిని ఉత్పత్తి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో శరీరం చల్లదనాన్ని కోరుకుంటుంది. చల్లటి పదార్థాలు తినడం త్రాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది, కాబట్టి ఐస్ క్రీం కోసం డిమాండ్ పెరుగుతుంది. మనస్తత్వవేత్త డాక్టర్ ఎకె కుమార్ దీనిని ఇంద్రియ ఉపశమనం అని పిలుస్తారని తెలిపారు. అంటే శరీరం లోపలి నుండి చాలా చల్లగా లేకపోయినా, ఐస్ క్రీం తినడం మనసుకు ఉపశమనం ఇస్తుంది.. అందుకే వేసవిలో మనం ఐస్ క్రీం ఎక్కువగా తినడానికి ఇష్టపడతాము.

## గుడ్లను ఉడకబెట్టేటప్పుడు పగిలిపోకుండా ఉండాలంటే..!

సాధారణంగా చాలా సందర్భాలలో గుడ్లు ఉడకబెడుతున్నప్పుడు అవి పగిలిపోతుంటాయి..అలా పగిలినప్పుడు గుడ్డు వృధా అయిపోతుంది. సరిగ్గా ఉడకదు. అలా కాకుండా ఉండాలంటే.. గుడ్లని ఉడకబెట్టేటప్పుడు కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుంది. ఇలా చేస్తే పెంకు సులువుగా రావడమే కాదు గుడ్లలో అవసరమైన పోషకాలు చెక్కుచెదరకుండా ఉంటాయి. దీనికి అద్భుతమైన రుచి ఉంటుంది.గుడ్లు ఉడకబెట్టేటప్పుడు వాటికి సరిపడా పెద్ద సైజు గిన్నెను తీసుకోవాలి. గిన్నెలో గుడ్లు మొత్తం మునిగేవిధంగా నీరు పోయాలి. ఇలా చేయడం వల్ల గుడ్లు ఒకదానికొకటి తగలకుండా ఉంటాయి. దాంతో పగలకుండా ఉంటాయి. మీరు గుడ్లు ఉడకబెడుతున్న గిన్నెలోని నీటిలో ఒక టీస్పూన్ ఉప్పు వేయాలి. ఇలా చేస్తే గుడ్లు పగలకుండా ఉంటాయి. ఇలా ఉప్పు నీటిలో గుడ్లను ఉడకబెట్టడం వల్ల వాటి పెంకు తీయటం సులభంగా ఉంటుంది. అలాగే, చాలా మంది కోడిగుడ్లను ఫ్రిజ్‌లో నిల్వ చేస్తుంటారు. నేరుగా వంటకు ఉపయోగిస్తారు. అలా ఎప్పుడు చేయకూడదు. మొదటగా వాటిని గది ఉష్ణోగ్రతకు తీసుకురావాలి. ఆ తర్వాత వాటిని ఉడకబెట్టాలి. మీరు చల్లటి గుడ్లను నేరుగా వేడి నీటిలో ఉడకబెట్టినట్లయితే అవి పగిలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గిన్నెలో నీరు మరుగుతుండగా గుడ్లు ఎప్పుడు అందులో వేయకూడదు. అలావేస్తే గుడ్డు నీటిలోనే పగిలిపోతాయి. ఒక గిన్నెలో 3-4 గుడ్ల కంటే ఎక్కువ ఉడకబెట్టకూడదు. ఇలా కూడా అవి పగిలిపోయే అవకాశం ఉంటుంది. ఇకపోతే, గుడ్లు ఉడకబెట్టేటప్పుడు ఎక్కువ మంట మీద ఉడికించొద్దు. మీడియం వేడి మీద మరిగించాలి. మీరు ఇలా చేస్తే, అది పగలకుండా ఉంటుంది. సుమారు 15 నిమిషాలు ఉడికిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు గుడ్లను వేడి నీటిలో నుంచి తీసి చల్లటి నీటిలో వేయాలి. సుమారు 10 నిమిషాల తరువాత వాటి పెంకులు తీయాలి. గుడ్డు పగలకుండా ఈజీగా వచ్చేస్తుంది.





## దానిమ్మ ఆకులతో ఆరోగ్య ప్రయోజనాలు

అవును ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం..దానిమ్మ ఆకులు ఎంతో పోషకమైనవిగా చెబుతున్నారు. దానిమ్మ ఆకుల వల్ల జీర్ణ సమస్యల నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఇది అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. ఇది నిద్ర సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దానిమ్మ ఆకులను ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివని అందరికీ తెలుసు. కానీ, దానిమ్మ ఆకులు కూడా అంతే ఆరోగ్యవంతమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా..? అవును ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం..దానిమ్మ ఆకులు ఎంతో పోషకమైనవిగా చెబుతున్నారు. దానిమ్మ ఆకుల వల్ల జీర్ణ సమస్యల నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఇది అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. దానిమ్మ ఆకులు మంచి ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేదంలో ఉపయోగిస్తారు. కామోద్దీపన వ్యాధులు, విరేచనాలు, మలబద్ధకం వంటి వ్యాధులతో బాధపడేవారు దీని రసం తాగడం ద్వారా త్వరగా ఉపశమనం పొందుతారని చెబుతారు. ఇది జీర్ణక్రియను సజావుగా చేయడంలో సహాయపడుతుంది. ఈ ఆకులు కడుపు నొప్పి, జీర్ణ సమస్యలు వంటి వివిధ ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఈ దానిమ్మ ఆకుల కషాయాన్ని ప్రతి ఉదయం మీరు నిద్రలేచిన వెంటనే లేదా రాత్రి పడుకునే ముందు తాగితే మంచిది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, దానిమ్మ ఆకును తినడం వల్ల శరీరానికి మంచి పోషకాలు లభిస్తాయని చెబుతారు. ఇది నిద్ర సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దానిమ్మ ఆకులను ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

## ఈ మొక్క ఇంట్లో పెంచితే పైసలు మస్తుగా వస్తాయి..!

ఇంట్లో శాంతి, సంపద ఉండాలంటే వాస్తు ప్రకారం కొన్ని మొక్కలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అలాంటి మొక్కల్లో మందార ఒకటి. ఇది అందమైన పూల మొక్క మాత్రమే కాదు.. లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైనదిగా భావిస్తారు. ఈ మొక్కను సరైన దిశలో నాటి బాగా చూసుకుంటే ఇంట్లో ధనం పెరుగుతుందని నమ్మకం.వాస్తు నిపుణులు చెప్పినట్లు మందార పువ్వుకు దైవశక్తిని ఆకర్షించే శక్తి ఉంటుంది. ఈ మొక్కను పెంచడం వల్ల ఇంట్లో ఉండే దోషాలు పోతాయని నమ్మకం. ముఖ్యంగా ఈ మొక్కను తూర్పు లేదా ఉత్తర దిశలో పెంచితే మంచిదని చెబుతారు. ఈ రెండు దిశలు అదృష్టాన్ని ఆకర్షిస్తాయని వాస్తులో భావిస్తారు. మందార పూలు సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికీ చాలా పల్లెటూరి ఇళ్లలో ఇవి నెమ్మదిగా పెరుగుతూ.. ఇంటిని శుభంగా ఉంచే మంచి చిహ్నంగా ఉన్నాయి. ఈ మొక్కను ఇంట్లో పెంచడం వల్ల లక్ష్మీ కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. అయితే మొక్క ఎండిపోకుండా తరచుగా నీరు పోస్తూ జాగ్రత్తగా పెంచాలి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు.. అప్పుల్లో కూరుకుపోయిన వారు ఈ మందార మొక్కను ఇంట్లో పెంచితే దోషాలు తగ్గుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం రోజున మీ ఇంట్లో డబ్బు నిల్వ చేసే చోట మందార పూలను ఉంచి.. గణపతిని దుర్గాదేవిని ధ్యానిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం. ఈ పనిని 7 రోజులపాటు రోజూ చేస్తే డబ్బు సమస్యలు దూరమవుతాయట.కుటుంబ సంబంధాల్లో గొడవలు, తారసాలు జరుగుతున్నప్పుడు బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మందార పువ్వుతో ఒక పరిష్కారం ఉంది. మీరు నిద్రపోయేటప్పుడు తల కింద పెట్టుకునే దిండు కింద ఈ పువ్వును ఉంచి నిద్రపోండి. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి సంబంధాలను మెరుగుపరుస్తుందని నమ్మకం.ఇంట్లో శాంతి కోరే వారు రాత్రివేళ రాగి గిన్నెలో నీటితో కలిపి మందార పూలను ఉంచి.. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజ చేసి ఆ నీటిని ఇంటి చుట్టూ చల్లుకోవచ్చు. ఇది శుభాన్ని పెంచి, చెడు శక్తులను తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధంగా వాస్తు ప్రకారం మందార మొక్క ఇంట్లో ఉండటం వల్ల ఆధ్యాత్మిక శక్తిని కలగజేయడమే కాకుండా.. డబ్బుకు సంబంధించిన ఇబ్బందులను తగ్గించే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మన ఇంట్లో పచ్చదనం, అందం, మంచి వాతావరణాన్ని తీసుకురావడంలో ఈ మొక్క ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.



## కలబంద జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో..

జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది. కలబంద ఎన్నో సుగుణాలు ఉన్న ఔషధ మ్నెక్క. కలబందలోని విటమిన్ దీ, జ, జు, ఫోలిక్ యాసిడ్ వంటి అనేక పోషకాలు ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మెరుగైన ఫలితాలు ఉంటాయి. కలబంద రసం మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పని చేస్తుంది. శరీరంపై ఏర్పడే గాయాలు మాన్పించే గుణాలు కలబందలో ఉన్నాయి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. కలబంద గుజ్జు, కొబ్బరి నూనెను కలిపి జుట్టుకు పట్టిస్తే ఎంతో మృధువుగా తయారవుతుంది. తలలో చుండ్రు వదిలిపోతుంది. కలబందలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్స్, ఖనిజాలు అధిక బరువును తగ్గిస్తాయి. ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును కలిపి తాగాలి. ఇది ఎంతో మేలు చేస్తుంది. కడుపులోని కొవ్వు, చెడుపదర్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ క్లీన్ అయిపోతాయి. శరీరంలోని టాక్సిన్‌స్‌ను బయటికి పంపించడంలో అలోవెరా జ్యూస్ సాయం చేస్తుంది. జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కొత్త చరిత్ర సృష్టించిన కమిన్స్!



లార్డ్స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అద్భుత బౌలింగ్‌తో 6 వికెట్లు తీసి కొత్త చరిత్ర సృష్టించాడు. 148 ఏళ్ల టెస్ట్ చరిత్రలో లార్డ్‌స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా కమ్మిన్స్ నిలిచాడు. లార్డ్‌స్‌లో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియన్ కెప్టెన్ పాట్ కమిన్స్ దెబ్బకు సౌతాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. కమిన్స్ ఏకంగా 6 వికెట్లు పడగొట్టి కొత్త చరిత్ర లిఖించాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరెవరూ సాధించలేని రికార్డును కమిన్స్ నెలకొల్పాడు. మొదటి రోజు వియాన్ ముల్డర్ వికెట్ తీసిన పాట్ కమిన్స్, రెండవ రోజు మొదటి సెషన్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా వికెట్ తీయడం ద్వారా తన వికెట్ల పంట పండిరచాడు. రెండవ సెషన్‌లో కమిన్స్ ఒకే ఓవర్‌లో కైల్ వెర్రెన్, మార్కో జాన్సెన్‌లను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత 45 పరుగులు చేసిన వియాన్ ముల్డర్‌ను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఇది అతని కెరీర్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం 14వ సారి. చివరికి కమిన్స్ ఇన్నింగ్స్ చివరి వికెట్ తీయడం ద్వారా మరో చరిత్ర సృష్టించాడు. కమిన్స్ తన ఆరో వికెట్‌గా చివర్లో కగిసో రబాడను అవుట్ చేశాడు. దీనితో అతను 68 టెస్ట్ మ్యాచ్‌లలో 126 ఇన్నింగ్స్‌లలో 300 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. కమ్మిన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 18.1 ఓవర్లు బౌలింగ్ చేసి, కేవలం 28 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ముఖ్యంగా లార్డ్‌స్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసిన తొలి విదేశీ కెప్టెన్‌గా నిలిచాడు. గతంలో లార్డ్‌స్‌లో విదేశీ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు న్యూజిలాండ్ స్పిన్నర్ డేనియల్ వెట్టోరి పేరిట ఉండేది. అతను 69 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఇది మాత్రమే కాదు, లార్డ్‌స్‌లో ఏ కెప్టెన్ చేసిన అత్యుత్తమ ప్రదర్శన రికార్డు కూడా ఇది. వెట్టోరి ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ బాబ్ విల్లీస్ రికార్డును బద్దలు కొట్టాడు. 1992లో భారత్‌పై జరిగిన ఇన్నింగ్స్‌లో విల్లీస్ 101 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు



# న్యూజిలాండ్‌తో టీమిండియా సిరీస్..

2026 టీ20 ప్రపంచ కప్ కోసం ఇప్పటికే ప్రణాళికలు మొదలయ్యాయి. ఎందుకంటే ఈ టోర్నమెంట్ కు కేవలం ఏడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో వరుసగా రెండో సారి పొట్టి ప్రపంచకప్ ను గెల్చుకోవడమే లక్ష్యంగా టీమిండియా ప్రణాళికలు రచిస్తోంది. ఐసీసీ టి20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కు భారతదేశంతో పాటు శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. కాబట్టి భారత జట్టు వరుసగా రెండవ టైటిల్ గెల్చుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు. 2024లో వెస్టిండీస్, అమెరికాలో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను టీమిండియా గెల్చుకుంది. ఇప్పుడు 2026 టి20 ప్రపంచ కప్ లోనూ అలాగే విజయకేతనం ఎగరవేయాలని భారత జట్టు భావిస్తోంది. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కోసం టీమిండియా ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. టీ20 ప్రపంచ కప్ కు ముందు టీం ఇండియా వైట్ బాల్ సిరీస్ ఆడనుంది. ఇందుకోసం న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ సిరీస్ జనవరి 11 నుంచి జనవరి 30 మధ్య జరుగుతుంది. టూర్ లో భాగంగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌ల జరగనున్నాయి. టీ20 ప్రపంచ కప్ నకు ముందు ఈ సిరీస్ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని టీమిండియా భావిస్తోంది. టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 8, 2026 నుంచి మార్చి 8, 2026 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ టోర్నమెంట్‌కు ముందు పటిష్టమైన న్యూజిలాండ్ జట్టుతో ఆడడం భారత జట్టుకు లాభిస్తుంది. ఈ సిరీస్ తర్వాత భారత జట్టు ఆటగాళ్ళు నేరుగా టీ20 ప్రపంచ కప్ లోకి ఆడనున్నారు. ప్రస్తుతం, భారత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్ Iూా 2025 టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించాడు. కాబట్టి అతని నాయకత్వంలో వరుసగా రెండవసారి టైటిల్ గెలుచుకునే అవకాశం ఉంటుంది. మొదటిసారి, 20 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. మొత్తం 55 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఈసారి టీ20 ప్రపంచకప్ పోరు మరింత రసవత్తరంగా సాగనుందని తెలుస్తోంది. Iూా 2025 టోర్నమెంట్‌లో చాలా మంది యువ ఆటగాళ్లు మంచి ప్రదర్శన ఇచ్చారు. ఇందులో చాలా మందికి టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో అవకాశం లభించవచ్చు.



# కుప్పకూలిన సౌతాఫ్రికా!

లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఔజ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ప్యాట్ కమిన్స్ 6 వికెట్లు తీసుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా 5 వికెట్లు తీశాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల ఆధిక్యం ఉంది. ఇంగ్లండ్‌లోని క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్ వేదికగా జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. బుధవారం మొదలైన ఫైనల్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ టెంబ బవుమా తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియాను ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు ఆహ్వానించి.. వాళ్లను కేవలం 212 పరుగులకే ఆలౌట్ చేసిన సౌతాఫ్రికా మంచి స్టార్ట్ అందుకుందని అంతా అనుకున్నారు. ప్రొటీస్ బౌలర్ కగిసో రబడా ఐదు వికెట్ల హాల్‌తో చెలరేగాడు. కానీ, బౌలర్ల కష్టానికి సౌతాఫ్రికా బ్యాటర్లు సరైన ఫలితం ఇవ్వలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయ్యారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఏకంగా 6 వికెట్లతో రెచ్చిపోయాడు. మిచెల్ స్టార్క్ 2, జోస్ హెజల్‌వుడ్ ఒక వికెట్ తీసుకున్నారు. ఇక సౌతాఫ్రికా బ్యాటర్లలో డేవిడ్ బెడిరగ్‌హామ్ 111 బంతుల్లో 6 ఫోర్లతో 45 పరుగులు, కెప్టెన్ బవుమా 84 బంతుల్లో 4 ఫోర్లతో 36 పరుగులతో రాణించారు. వీళ్లిద్దరు మినహా మరే బ్యాటర్ కూడా ఆసీస్ బౌలర్ల ధాటికి ఎదురొడ్డి నిల్చోలేకపోయారు. ఆట రెండో రోజు రెండో సెషన్‌లోనే రెండు జట్ల తొలి ఇన్నింగ్స్‌లు ముగిశాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 74 పరుగుల లీడ్ దక్కింది. మరి రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మంచి బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ వారి వైపే వెళ్లే అవకాశం ఉంది. దీంతో ఇక ఆస్ట్రేలియాకు రెండో డబ్ల్యూటీసీ టైటిల్ ఖాయం అని క్రికెట్ నిపుణులు అంటున్నారు. అలా కాకుండా సౌతాఫ్రికా బౌలర్లు రెచ్చిపోయి.. ఆస్ట్రేలియాను అతి తక్కువ స్కోర్‌కు ఆలౌట్ చేస్తే వారికి గెలిచే అవకాశం ఉంది. దాదాపు మూడో రోజు లేదా నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి విజేత ఎవరో తేలే అవకాశం ఉంది.

# 'కూలీ'లోనూ రోలెక్స్ తరహా విధ్వంసం

కమల్ హాసన్ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'విక్రమ్' సినిమాలో మిగతా ఆకర్షణలన్నీ ఒకెత్తయితే.. చివర్లో రోలెక్స్ పాత్రలో సూర్య చేసిన విధ్వంసం మరో ఎత్తు. కనిపించింది కొన్ని నిమిషాలే అయినా.. రోలెటక్స్ పాత్రలో అదరగొట్టేశాడు సూర్య. సినిమాలో కమల్‌కు దీటైన విలన్ లేదన్న చిన్న అసంతృప్తి పోగొడుతూ.. మోస్ట్ వయొలెంట్ రోలెక్స్ క్యారెక్టర్లో సూర్య పాత్రను ప్రెజెంట్ చేసి.. ప్రేక్షకులకు గూస్ బంప్స్ ఇచ్చాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. తన తర్వాతి చిత్రం 'లియో'లోనూ ఇలాంటి మెరుపులను ప్రేక్షకులు ఆశించారు కానీ.. నిరాశ తప్ప లేదు.కానీ లోకేష్ కొత్త చిత్రం 'కూలీ'లో మాత్రం క్లైమాక్స్ ట్రీట్ గట్టిగానే ఉండబోతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర కీలక పాత్రలు పోషిస్తుండడమే ప్రేక్షకులకు ఎంతో ఎగ్జైట్మెంట్ కలిగిస్తోంది. అది చాలదన్నట్లు ఇందులో ఆమిర్ ఖాన్ క్యామియో రోల్ చేస్తున్న విషయం కూడా ఖాయమైంది. స్వయంగా ఆమిరే ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. 'కూలీ'లో తన పాత్ర నిడివి పరంగా చిన్నదే కానీ.. అది చాలా ముఖ్యమైన పాత్ర అని ఆమిర్ తెలిపాడు. దాని ఇంపాక్ట్ బలంగా ఉంటుందన్నాడు. సినిమా చివర్లో తన పాత్ర వస్తుందని కూడా ఆమిర్ తెలిపాడు. ఈ సినిమా కోసం తనను లోకేష్ సంప్రదించినపుడు కథేంటో కూడా తాను అడగలేదని.. రజినీకాంత్ సినిమాలో క్యామియో అనగానే సరే అనేశానని ఆమిర్ వెల్లడిరచాడు.





# ఫేక్ అకౌంట్‌తో అల్లు అరవింద్..

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సెలబ్రెటీలు చాలా తక్కువమంది. అలా ఉన్న వాళ్లను జనం ఊరికే ఉండనివ్వరు. వాళ్లను నానా మాటలు అని.. సోషల్ మీడియాకు ఓ దండం అనిపించేస్తారు. హరీష్ శంకర్ సహా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఫిలిం సెలబ్రెటీలు చాలా నెగెటివిటీని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. అందుకే చాలామంది సినీ జనాలు సోషల్ మీడియాకు దూరంగా ఉన్న వాళ్లు కూడా అంత యాక్టివ్‌గా ఉండరు. దీంతో పాటు ఇంకో వర్గం కూడా ఉంటుంది. మారు పేరుతో ఉంటూ సోషల్ మీడియా ట్రెండ్స్ అన్నింటినీ ఫాలో అవుతుంటుంది ఈ వర్గం. తాను కూడా ఆ వర్గానికే చెందుతానని అంటున్నారు సీనియర్ నిర్మాత అల్లు అరవింద్. బన్నీ వాసు ప్రత్యేకంగా పెట్టుకున్న నిర్మాణ సంస్థ 'బన్నీ వాసు వర్క్స్'లో తెరకెక్కిన తొలి చిత్రం 'మిత్రమండలి' టీజర్ లాంచ్ ఈవెంట్లో తనకున్న ఫేక్ అకౌంట్ గురించి అరవింద్ వెల్లడిరచారు. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక.ఎం ఇటీవల సినిమాల్లోనూ నటిస్తున్న సంగతి తెలిసిందే. తమిళంలో 'పెరుసు' అనే హిట్ మూవీలో నటించిన నిహరిక తెలుగులో నటించిన తొలి చిత్రం.. మిత్రమండలి. ఆమె గురించి అరవింద్ మాట్లాడుతూ.. తాను నిహారిక ఫాలోవర్ అని, ఆమె వీడియోలు రెగ్యులర్‌గా చూస్తుంటానని తెలిపారు. దీనికి నిహారిక ఆశ్చర్యపోతుంటే.. తాను ఫేక్ అకౌంట్‌తో ఆమెను ఫాలో అవుతున్నట్లు అసలు విషయం వెల్లడిరచారు అరవింద్. ఒరిజినల్ పేరుతో అకౌంట్ నడిపితే.. సోషల్ మీడియా జనాలు ఊరుకోరని.. పిచ్చి పిచ్చి కామెంట్లు పెట్టి, నానా బూతులు తిట్టేస్తారని.. అందుకే ఇలా మారు పేరుతో సోషల్ మీడియాలో ఉంటున్నానని.. ప్రస్తుత ట్రెండ్స్ అన్నీ తనకు తెలుసని అరవింద్ చెప్పారు.

# ఆ ఇద్దరితోనే త్రివిక్రమ్ సినిమాలు



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేయబోయే సినిమాల గురించి గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న హడావిడి మామూలుగా లేదు. అల్లు అర్జున్ తో ఫాంటసీ మూవీ జూనియర్ ఎన్టీఆర్ కు చేరడం దగ్గరి నుంచి ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న వెంకటేష్ త్రివిక్రమ్ కలయిక దాకా లీకులన్నీ ప్రచారాలుగా మారిపోయాయి. అయితే రామ్ చరణ్ తో కూడా ఒక మూవీ ఉంటుందనే వార్త గట్టిగా చక్కర్లు కొట్టింది. పెద్ది తర్వాత, సుకుమార్ ఆర్సి 17 కన్నా ముందు ఈ కాంబో ఉంటుందని విశ్వసనీయ వర్గాలు గట్టిగానే చెప్పాయి. కానీ సితార, హారిక హాసిని నుంచి అధికారికంగా అప్డేట్ వచ్చింది.అందులో చెప్పిన ప్రకారం త్రివిక్రమ్ ప్రస్తుతం కమిట్ మెంట్ ఇచ్చిన హీరోలు ఇద్దరే. జూనియర్ ఎన్టీఆర్, వెంకటేష్. మిగిలినవి ఊహాగానాలు మాత్రమేనని, ఏదైనా ఉంటే మళ్ళీ ట్విట్టర్ వేదికగా ప్రకటిస్తామని నాగవంశీ కుండబద్దలు కొట్టేశారు. ఇది మెగా ఫ్యాన్స్ కి కొంత నిరాశ కలిగించే విషయమే అయినా అంత తేలిగ్గా కొట్టి పారేయడానికి లేదు. పవన్ కళ్యాణ్ సూచన మేరకు చరణ్ త్రివిక్రమ్ కలయికకు ప్రతిపాదన జరిగిన మాట వాస్తవమే కానీ అదెప్పుడు, ఎంత టైం పడుతుంది, రాబోయే ఏడాదిలో ఉంటుందా లేదానేది ప్రస్తుతానికి సస్పెన్స్. అప్పటిదాకా వెంకీ, తారక్ మాత్రం అఫీషియల్ లిస్టులో ఉంటారు. వెంకటేష్ ప్రస్తుతం రెస్టులో ఉన్నారు. త్రివిక్రమ్ సినిమాకి వచ్చే నెల శ్రీకారం చుట్టబోతున్నట్టు సమాచారం. దీంతో పాటు మెగా 157లోనూ వెంకీ మామ నటించబోతున్నాడు.

# రజనీకాంత్ నిరాడంబరత



దేశంలోనే అత్యధిక పారితోషకం తీసుకునే నటుడిగా పేరు తెచ్చుకున్న సౌతిండియా సూపర్ స్టార్ రజనీకాంత్ నిజజీవితంలో దర్జాలకు, విలాసాలకు దూరంగా ఉంటారు. ఈ వయసులో కూడా యంగ్ హీరోలకు దీటుగా వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఆయన దూసుకుపోతున్నారు. నిజజీవితంలో ఎంతో సింపుల్‌గా ఉంటారు రజనీకాంత్. కానీ ఆయన ఏ స్థాయి నిరాడంబరతతో ఉంటారు అన్న విషయం తెలిస్తే మాత్రం షాక్ అవుతారు. రజనీకాంత్ నటించిన దళపతి సినిమాలో అరవిందస్వామి కూడా నటించారు. ఇందులో అరవిందస్వామి రజినీకాంత్ తమ్ముడి పాత్ర పోషించారు. ఈ మూవీ తర్వాత అరవింద స్వామికి హీరోగా మంచి ఆఫర్లు కూడా వచ్చాయి. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో రజనీకాంత్ చేసిన పని చూసి అరవిందస్వామి షాక్ అయ్యారట. ఒకరోజు షూటింగ్ అయిన తర్వాత బాగా అలసిపోయిన అరవిందస్వామి తెలియకుండా రజనీకాంత్ గదిలోకి వెళ్ళాడు. అప్పటికే రూమ్ లో ఏసీ ఆన్ చేసి ఉండడంతో హ్యాపీగా మంచంపై పడుకొని హాయిగా నిద్రపోయాడు. తెల్లవారి లేచి చూసేసరికి అదే గదిలో నేలపై రజనీకాంత్ పడుకుని కనిపించారట. కంగారుగా నిద్రలేచిన అరవిందస్వామి బయటకు వెళ్లి యూనిట్ సభ్యులను ఏం జరిగింది అని ఆరా తీస్తే.. గదిలోకి వచ్చి ఆదమరచి నిద్రపోతున్న అరవింద స్వామిని చూసిన రజనీకాంత్.. 'అతన్ని లేపొద్దు.. అక్కడే పడుకోనివ్వండి'అని తన అసిస్టెంట్ డైరెక్టర్ తో చెప్పారట. అంతేకాదు నేల మీద పక్క వేసుకొని పడుకొని నిద్రపోయారట. ఆ మాట విన్న అరవిందస్వామికి నిజజీవితంలో రజనీకాంత్ ఎంత నిరాడంబరంగా ఉంటారు అన్న విషయం అర్థమైంది.

# మలయాళ దర్శకుడికి బన్నీ పచ్చజెండా ?

పుష్ప 2 దెబ్బకు ప్యాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ సాధించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీ సినిమాతో ఏకంగా ఇంటర్నేషనల్ మార్కెట్ ని టార్గెట్ చేసుకున్నాడు. హాలీవుడ్ స్టాండర్డ్స్ ని చేరుకునేందుకు అధిక శాతం విదేశీ నిపుణులతో రూపొందే ఈ ఫాంటసీ మూవీ షూటింగ్ ఇటీవలే ముంబైలో మొదలయ్యింది. హీరోయిన్ గా దీపికా పదుకునేని ఇటీవలే అధికారికంగా ప్రకటించారు కానీ ఇందులో మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా ఉన్నారనేది ముంబై లీక్స్ నుంచి తెలుస్తోంది. ఇదిలా ఉండగా కారణాలు ఏవైనా త్రివిక్రమ్ సినిమాను వదిలేసుకున్న బన్నీ లిస్టులో ఇప్పుడో మలయాళం డైరెక్టర్ చేరాడట.గత కొన్ని నెలలుగా అల్లు అర్జున్ ని కలుస్తున్న అతను స్టోరీని దాదాపు ఓకే చేయించుకున్నాడని, ఫైనల్ వెర్షన్ లాక్ కాగానే అనౌన్స్ మెంట్ ఇవ్వాలని చూస్తున్నారట. విశ్వసనీయ సమాచారం మేరకు బాసిల్ జోసెఫ్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. ఇతను ఇప్పటిదాకా మలయాళంలో డైరెక్ట్ చేసినవి మూడు సినిమాలు. అన్ని బాగానే ఆడాయి కానీ 2021లో వచ్చిన మిన్నల్ మురళి ఓటిటిలో రిలీజైనా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచి బాసిల్ జోసెఫ్ పేరు పైకి తీసుకెళ్ళింది. ఇది కరోనా టైంలో జరిగింది. ఆ తర్వాత బాసిల్ జోసెఫ్ మళ్ళీ మెగా ఫోన్ చేపట్టలేదు. హీరోగా వరస హిట్లు పడటంతో నాలుగేళ్లు డైరెక్షన్ కు దూరంగా ఉన్నాడు. ఈ గ్యాప్ లో ఒక అద్భుతమైన సబ్జెక్టు సిద్ధం చేసుకున్నాడని, అది అల్లు అర్జున్ కి వినిపిస్తే నచ్చిందని అంతర్గతంగా వినిపిస్తున్న మాట. ఇది ఎంతవరకు నిజమనేది ఇంకో రెండు మూడు నెలలు ఆగితే తెలిసి రావొచ్చు. బాసిల్ జోసెఫ్ కాకుండా మరో ఇద్దరు కేరళ డైరెక్టర్లు తమ ప్రయత్నాల్లో ఉన్నారట. ఫైనల్ గా బన్నీ ఎవరికి



ఓకే చెబుతాడనేది వేచి చూడాలి. పుష్ప నుంచి ఆచితూచి అడుగులు వేస్తున్న అల్లు అర్జున్ నిజంగా బాసిల్ జోసెఫ్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తే అది పెద్ద షాకవుతుంది. తన జడ్జ్ మెంట్, నిర్ణయాల్లో చాలా ఏళ్లుగా తప్పటడుగు వేయని బన్నీ ఈసారి కూడా సరైన దిశలో వెళ్తాడని ఫ్యాన్స్ నమ్మకం.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in